**<u>ఎస్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>**

పత్రికా ప్రకటన తేదీ.15.08.2024

**<u>78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ గారు.</u>**

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ది.15.08.2024వ తేదీన ఎస్.టి.ఆర్. పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం నందు పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్., జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు... ఎస్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తూ, ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలితమే ఈ స్వాతంత్ర్యమని, వారి త్యాగఫలాన్ని మన భారతీయులందరు ఇప్పుడు ఆనందంగా అనుభవిస్తున్నామని, ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకుంటూ వారిని స్ఫూర్తిగా తీసుకొని ఎల్లవేళలా దేశ సేవకు మరియు ప్రజల సేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. అనంతరం అధికారులు మరియు సిబ్బందికి మిఠాయిలు అందించినారు.

ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు గౌతమీ షాలి ఐ.పి.ఎస్., ఏ.బి.టి.ఎస్. ఉదయరాణి ఐ.పి.ఎస్., టి.హరికృష్ణ, కే.చక్రవర్తి, ఎ.డి.సి.పి.లు టి.కనకరాజు, ఎం.కృష్ణ మూర్తి నాయుడు, ఆర్.శ్రీహరిబాబు, డి.ప్రసాద్, ఎ.సి.పి.లు కె.వి.వి.ఎస్.వి.ప్రసాద్, కే.వెంకటేశ్వర్లు , డి.ప్రసాద రావు, పోలీస్ అధికారులు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐ.లు, సిబ్బంది, పోలీస్ కమీషనరేట్ కార్యాలయ పరిపాలనా విభాగంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.